క్లుప్తంగా

మొరిశెట్టి కృష్ణమూర్తి మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిషోర్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం వాసి, బీఆర్‌ఎస్‌ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్‌ తండ్రి, ఆర్యవైశ్య సంఘం సీనియర్‌ నాయకుడు మొరిశెట్టి కృష్ణమూర్తి(94) అనారోగ్యంతో మృతిచెందారు. అతడి మృతదేహానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ శనివారం నివాళులర్పించారు. అలాగే మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావులు వేర్వేరుగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్‌, జెడ్పీటీసీలు దావుల వీరప్రసాద్‌యాదవ్‌, జీడి భిక్షం, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌ ఉన్నారు.

బీజేపీ గెలుపుతోనే న్యాయం

తుంగతుర్తి : బీజేపీ గెలిచి మూడోసారి మోదీ ప్రధాని అయితేనే అందరికీ సమన్యాయం జరుగుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తాలు మోస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహేందర్‌, లింగయ్య, భిక్షం, నరేష్‌, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

బీసీలను గుర్తించిన పార్టీలకే మద్దతు

మద్దిరాల : చట్టసభల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించిన పార్టీలకే మద్దతు ఉంటుందని గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌కుమార్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని శ్రీనివాస్‌గౌడ్‌ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. పార్లమెంట్‌ ఎన్నికల్లో భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు కన్న వీరన్న, ఆకుల ఉప్పలయ్య, గుండ్ల నాగయ్య, పులుసు శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెన్‌పహాడ్‌ : అనాజిపురం ఆదర్శ పాఠశాలలో ఇంటర్‌ ఫస్టియర్‌లో అడ్మిషన్‌లకు ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపల్‌ ప్రమీల శనివారం తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో ఇంగ్లిష్‌ మీడియంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌

తిరుమలగిరి : కాంగ్రెస్‌ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ అన్నారు. శనివారం తిరుమలగిరిలో కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. భువనగిరి కాంగ్రెస్‌ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీ అందించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి వచ్చాక తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.10 కోట్లు వచ్చాయని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల కోరిక అయిన ప్రభుత్వ జూనియర్‌ కళాశాల కాంగ్రెస్‌ ప్రభుత్వం రాగానే మంజూరైందని తెలిపారు. రూ.173 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. కాంగ్రెస్‌ పార్టీకి ఓటేస్తే అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్‌, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్‌, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్‌, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ శాగంటి అనసూయరాములు, మూల అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్‌ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోనూ కాంగ్రెస్‌దే అధికారం

కేంద్రంలో కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చి రాహుల్‌ గాంధీ ప్రధాని అవుతారని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్‌ అన్నారు. శనివారం మున్సిపల్‌ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద శాతం అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ వరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీ వస్తుందని అన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌ పార్టీలు పోటీలోనే లేవన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు నరేష్‌, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్‌, అమరేందర్‌ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, భాస్కర్‌ పాల్గొన్నారు.



తిరుమలగిరి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్‌

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన మాజీ ఉపసర్పంచ్‌ పులిచర్ల ప్రభాకర్‌, నోముల పుల్లయ్య, పులిచర్ల యాదగిరి, జగన్‌, యోగి, నోముల శేషు, నోముల లవకుమార్‌తోపాటు కొంతమంది శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌ సమక్షంలో తిరుమలగిరిలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్‌, మండల కాంగ్రెస్‌ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్‌, రాంబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 100 కుటుంబాలు చేరిక

తిమ్మాపురం, జ్యోతులనగర్‌లలో శనివారం పీఏసీఎస్‌ మాజీ చైర్మన్‌ ఇందుర్తి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సామేల్‌ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జ్యోతుల మల్లయ్యశ్రీదేవి, నిమ్మనగోటి కిరణ్‌, పాలెల్లి పుల్లయ్య, అన్నపూర్ణ, యాగయ్య, లక్ష్మీనర్సుతో పాటు వంద కుటుంబాలు ఉన్నాయి.



తుంగతుర్తి : వెంపటిలో ప్రచారం..

కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పాలెల్లి సురేష్‌, జీడి వీరస్వామి, వేములకొండ ఉప్పలయ్య, లక్ష్మాజి, కోటిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

నూతనకల్‌ : కాంగ్రెస్‌ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్‌ తెలిపారు. శనివారం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ కార్యకర్తలు 20మంది తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్‌ బాణాల సుదర్శన్‌రెడ్డి, బత్తుల నాగమల్లు, వేర్పుగొండ సురేష్‌, బత్తుల సురేష్‌, శ్రీనివాస్‌, ఇరుగు శ్యాం, పంతం వెంకన్న, బాణాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి : భువనగిరి కాంగ్రెస్‌ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌ కుమార్‌ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామేల్‌ అన్నారు. శనివారం గొట్టిపర్తి, వెంపటి, రావులపల్లి, మానాపురం, సంగెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అనంతరం పలు పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌, మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌ రావు, డీసీసీబీ డైరెక్టర్‌ గుడిపాటి సైదులు, దొంగరి గోవర్ధన్‌, చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.



నూతనకల్‌ : కాంగ్రెస్‌ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్‌



అర్వపల్లి : కాంగ్రెస్‌లో చేరుతున్న జ్యోతులనగర్‌ గ్రామస్తులు

రేవంత్‌ రెడ్డి హయాంలోనే అభివృద్ధి

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌ చైర్మన్‌ పటేల్‌ రమేష్‌ రెడ్డి

భానుపురి : సీఎం రేవంత్‌ రెడ్డి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌ చైర్మన్‌ పటేల్‌ రమేష్‌ రెడ్డి అన్నారు. నల్లగొండ పార్లమెంట్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ అభ్యర్థి రఘువీర్‌ రెడ్డిని గెలిపించాలని శనివారం పట్టణంలోని 35వ, 19వ, 3వ వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని కార్నర్‌ సమావేశాల్లో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే జగదీష్‌ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, నల్లగొండలో బీఆర్‌ఎస్‌ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్‌ అభ్యర్థి ఇక్కడ గెలిస్తే జగదీష్‌ రెడ్డి అంబేద్కర్‌ చౌరస్తా వద్ద ముక్కు నేలకు రాసేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దేశంలోనూ కాంగ్రెస్‌ గాలి వీస్తోందని, అత్యధిక ఎంపీ స్థానాలను గెలిచి రాహుల్‌ను ప్రధానిని చేసుకోవాలన్నారు. అనంతరం రమేష్‌రెడ్డి నివాసంలో పెన్‌పహాడ్‌ మండలం చీదెళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌, ఎంపీటీసీ గుర్రం అమృతారెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు డాక్టర్‌ రామ్మూర్తి యాదవ్‌, ముదిరెడ్డి రమణారెడ్డి, షఫీఉల్లా, నిమ్మల వెంకన్న, వల్దాసు దేవేందర్‌, జ్యోతి కరుణాకర్‌, శ్రీవిద్య, బొజ్జ కాంతమ్మ, బొజ్జ సంజయ్‌, తండు శ్రీనివాస్‌ పాల్గొన్నారు.



19వ వార్డులో మాట్లాడుతున్న పటేల్‌ రమేష్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



తిరుమలగిరి : ప్రచారంలో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : భువనగిరి బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. తిరుమలగిరిలోని మత్స్యకారుల వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.రవీందర్‌, శ్రీను, వెంకన్న, ఉపేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కొమ్మాల, తిమ్మాపురం, పర్సాయపల్లి గ్రామాల్లో క్యామ మల్లేష్‌ గెలుపుకోసం శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌, రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌ గౌడ్‌ పాల్గొన్నారు.

నాగారం : భువనగిరి బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. శనివారం మామిడిపల్లిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్‌ : పార్లమెంట్‌ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీని ఓడించాలని బీఆర్‌ఎస్‌ మండల ప్రధాన కార్యదర్శి వెన్న సీతారాంరెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని ధర్మాపురంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడారు. నల్లగొండ బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

చివ్వెంల : కాంగ్రెస్‌ పార్టీతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పార్టీ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్‌ అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడారు. నల్లగొండ కాంగ్రెస్‌ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వాసుదేవరావు, దొనకొండ వీరయ్య,. సుంకరి ఉపేందర్‌, వీరబోయిన సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలో చామల కిరణ్‌కుమార్‌ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ శాగంటి అనసూయరాములు, నాయకులు జేరిపోతుల బాబు, నాగేష్‌, వెంకటేష్‌, సతీష్‌ పాల్గొన్నారు.

జాతీయ టెన్నిస్‌ క్రీడాకారిణి రేఖ ప్రచారం

అర్వపల్లి : భువనగిరి కాంగ్రెస్‌ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని అడివెంల, గోపాల్‌రెడ్డినగర్‌ గ్రామాల్లో శనివారం జాతీయ టెన్నిస్‌ క్రీడాకారిణి, రేఖ చారిటబుల్‌ ట్రస్టు ఫౌండర్‌ డాక్టర్‌ బోయలపల్లి రేఖ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ మడ్డి పద్మ, కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌(ఎస్‌) : మండల కేంద్రంలో కాంగ్రెస్‌ పార్టీ జిల్లా నాయకుడు కాకి కృపాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు.



ఆత్మకూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

సూర్యాపేట : బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సంయుక్త కిసాన్‌ మోర్చా రాష్ట్ర కన్వీనర్‌ పశ్య పద్మ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్‌ రెడ్డిని, భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్‌ కుమార్‌ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో దొడ్డ వెంకటయ్య, మండారి డేవిడ్‌కుమార్‌, దండ వెంకటరెడ్డి, సయ్యద్‌ పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి : సీపీఐ(ఎంఎల్‌) మాస్‌లైన్‌

తుంగతుర్తి : పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ (ఎంఎల్‌) మాస్‌లైన్‌ జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు బాణాల వెంకట్‌ రెడ్డి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్‌ గొడ్డలి నర్సయ్య, కాసర్ల దుర్గయ్య, హుస్సేన్‌బి, ఉప్పుల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ గెలిస్తేనే మేలు

భానుపురి : బీఆర్‌ఎస్‌ అభ్యర్థుల గెలుపుతోనే ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్‌ఎస్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో వెంపటి గురూజీ, నాయకులు ధరావత్‌ శివరాంనాయక్‌ పాల్గొన్నారు.

